## పాఠశాల విద్యార్థులా..హమాలీలా..!

**(మొదటి పేజీ తరువాయి )** అయితే ఆచరణలో అందుకు భిన్నంగా ఉంది. తమ పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాలకు మేము కష్టపడినా మా పిల్లలకు కష్టాలు తెలియకూడదని విద్యకోసం పాఠశాలకు పంపిస్తున్నామని కానీ ఉపాధ్యాయులు మా పిల్లల చేత పుస్తకాలు,మద్యాహ్న భోజనం వండడం కోసం కట్టెలు మోపించడం,చెట్లకు నీరు పోయించడం ఇలాంటి వెట్టిచాకిరి పనులు మా పిల్లల చేత చేయించడం ఎంతవరకు సమంజసమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థుల చేత ఇలాంటి పనులు చేయించిన నంబర్‌వన్ పాఠశాల హెడ్‌మాస్టర్,మండల విద్యాశాఖ అధికారిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి భాద్యులపై చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వృథాగా ప్రవహిస్తున్న తాగునీరు

**(మొదటి పేజీ తరువాయి )** దీంతో రైతులు, వ్యవసాయ కూలీలు, బాటసారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గొల్ల గట్టన్న పొలం సమీపంలో పైపులైన్ లీకేజికావడంతో నీరు వృధాగా రోడ్డుపై ప్రవహిస్తుంది. పగిడ్యాల నుంచి లక్ష్మాపురం గ్రామానికి వెళ్లేద్విచక్రవాహనదారులు, బాటసారులు, ముఖ్యంగా పొలాలకు వెళ్లే రైతులు, వ్యవసాయకూలీలు, పొలాలకు ఎరువులు ఎద్దులబండ్లపై తరలించేరైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. మూడు రోజుల నుంచి నిత్యం నీరు ప్రవహించడం వల్ల మట్టిరోడ్లుకూడాను దెబ్బతినే అవకాశంవుందనీ రైతులు వాపోతునా న్రు. మూడు రోజుల నుంచి రోడ్డుపై పైపులైన్ లీజీఅయి వృధాగా నీరు ప్రవహిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారనీ రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధితాధికారులు స్పందించి పైపులైన్‌లీకేజి కాకుండా మరమ్మత్తులు చేపట్టాలనీ రైతులు కోరుతున్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి భక్తుల నిలువు దోపిడీ

**(మొదటి పేజీ తరువాయి )** రూ.6000 ఒక రోజుకు భక్తులనుండి వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఏసి,రూములు,సూట్ రూములైతే సామాన్యులు ఉండలేని పరిస్థితి నెలకొంది.ప్రతి సంవత స్రరం ఈ తంతు కొనసాగుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు.ప్రవేట్ లాడ్జ యజమానులు భక్తుల వద్దనుండి ఇంత దోచుకుంటున్నా అధికారులు మాత్రం ఇదేమీ పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు.మంత్రాలయంలో సుమారు 90 వరకు ప్రైవేట్ లాడ్జలున్నా ఒక్క లాడ్జిలో కూడా ధరల పట్టిక ఉ ండదు.గతంలో పలుమార్లు మంత్రాలయం పోలీసులు లాడ్జలలో ధరల పట్టిక ఉంచుకోవాలని సూచించినా లాడ్జ్ యజమానులు పట్టించుకోవడం లేదు.సుదూర ప్రాంతాల ను ండి శ్రీ రాఘవేంద్రస్వామి అనుగ్రహం కోసం మంత్రాలయం వస్తే సరైన వసతి లేక ప్రవేట్ లాడ్జ యజమానులు మాకు చుక్కలు చూపిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భక్తులు మాత్రం ప్రైవేట్ లాడ్జలను ఆశ్రయిస్తూ భక్తులు జేబులకు చిల్లులు వేసుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి భక్తుల నిలువు దోపిడీని అరికట్టాలని భక్తులు కోరుతున్నారు.

# జలసిరుల సోయగాలతో గంగమ్మ పరవళ్లు

**(మొదటి పేజీ తరువాయి )**

అదే విధంగా వరద ప్రవాహవేగంతో జలసవ్వడిని సంతరించుకుంటూ సందర్శకులను పలకరిస్తుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వ్యయర్‌కు వరద ప్రవాహవేగం మరింతగా ఇన్‌ఫ్లో పుంజుకోవడంతో జలశయం అదికారులు అప్రమత్తమైయారు. అదే విధంగా జలశయం నుండి జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూచేందుకు సందర్శకులు తాకిడి పెరిగింది.ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తెరచి స్పిల్ వే ద్వారా 2,41,748 క్యూసేక్యుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 26,361 క్యూసేక్యుల నీరు,సుంకేసుల నుండి 90,942 క్యూసేక్యుల నీరు, మొత్తం 3,59,051 క్యూసేక్యుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమం లోనే శ్రీశైలం రిజర్వ్యయర్ శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.30 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 211.4759 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,252 క్యూసేక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం రెండు జలవిధుత్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తిని జెన్‌కో అదికారులు కొనసాగిస్తున్నారు.

- ఆజాద్ కా అమృత్ మహోత్సవాలలో పాల్గొన్న ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి
- జాతీయ నేతల చిత్రపటాలతో భారీ ర్యాలీ
- స్వాతంత్ర్య సమర పోరాటంలో అవుకుకి ప్రత్యేక స్థానం
- మదర్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు



శాంతి కబోతాన్ని ఎగురవేసి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి

## అంబరాన్నంటిన సంబరాలు

**అవుకు, ఆగస్టు13,ప్రభాతవార్త:** భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.ఆజాది కా అమృత్ మహోత్సవాలలో భాగంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా 76వ స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానం పలుకుతూ అవుకు పట్టణంలో శనివారం మదర్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు తమ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమానికి మండల అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌రెడ్డి శాంతి కబోతం ఎగురవేసి ప్రారంభించడం జరిగింది.చిన్నారులు భారతమాత,మహాత్మా గాంధీ,ఉయ్యాలవాడ నరసింహారెడ్డి,అల్లూరి సీతారామరాజు,ఝాన్సీ లక్ష్మిబాయి,సరోజిని నాయుడు మొదలగు జాతీయ నాయకుల వేషధారణతో పట్టణ వీధుల వెంట భారత్‌మాతకీ జై అంటూ నినాదాలు పలికారు.విద్యార్థులు సుమారు 1000 జాతీయ జెండాలు,50కి పైగా జాతీయ నాయకుల ఫ్లెక్సీలు,జాతీయ నాయకుల మాస్కులు ధరించి జాతీయ జెండాలు పంచుతూ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ పట్టణంలోని బస్టాండ్,తేరు,సెంటర్‌ల మీదుగా మార్కెట్,బస్టాండ్‌లలో నిర్వహించారు.బస్టాండ్ సమీపంలో విద్యార్థులు పిరమిడ్స్ వేసి ప్రజలందరిని ఆనందింపజేశారు.అలాగే విద్యార్థిని లిఖిత,మానసలు జాతీయ నాయకుల గురించి స్పీచ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ మన రేనాటి గడ్డ బిడ్డ అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి తోడుగా మన అవుకు రాజు అయిన నరమన రాజు తన సైన్యాన్ని బ్రిటిష్ వారి పైకి పంపించి మన అవుకు వారు కూడా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎందరో జాతీయ నాయకుల త్యాగ ఫలితంగా మనం 75వ సంవత్సరం పూర్తిచేసుకుని ఈ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేశారు.భారతీయులుగా మనకున్న గుర్తింపును వాడుకోవడమేకాక దేశానికి కూడా సేవ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ముచ్చలపురి రామసుబ్బమ్మ,ప్రధానోపాధా య్యయులు రాయసం మురళీమోహన్,ఉపాధ్యాయులు విజయ్,మద్దిలేటి,కొండన్న,కిశోర్,మనోహర్,జోసఫ్,బాలన్న మరియు ఉపాధ్యాయునీలు సుగుణ,అంబ్రేశ్వరి,రామలక్ష్మి,చంద్రకళ,విశాలాక్షి,పుష్పావతి,సుకన్య పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులను పరిశీలించిన ఈఈ

**వెలుగోడు, ఆగస్టు13,ప్రభాతవార్త :** వెలుగోడు మండలంలోని పట్టణంలోని పాఠశాలలోని చేపట్టిన నాడు-నేడు పనుల పురోగతిని శనివారం అర్‌డబ్ల్యుఎస్ ఈఈ మనోహర్, డీఈ శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా వెలుగోడు పట్టణంలోని ఎంపీయుపి (ఉర్దూ), ఎంపీపీ 4వ వార్డు పాఠశాల నాడు-నేడు పనులు, వాటిని సంబందించిన పాఠశాల సీలింగ్ యొక్క స్థితిగతుల ను పరిశీలించారు. అలాగే అయా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి పనులను సకాలం పూర్తి చేయాలన్నారు. పనులకు సంబందించిన మెటీరియల్‌కు ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బ్రహ్మంనాయక్, ఏఈ పక్కీరయ్య, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## రేపు కొండల రాయుడికి ప్రత్యేక పూజలు

**(మొదటి పేజీ తరువాయి )** అయితే తేళ్లను పట్టుకునే సందర్భంలో అవి కుడితే తమకేమి కాదంటూ కూడా భక్తులు పేర్కొనడం ఇక్కడ గమనార్హం. ఒకవేళ తేలు కుట్టినా గుడి చుట్టు ప్రదక్షణలు చేసి స్వామివారిని మొక్కుకుంటే ఏ బాధ ఉండదని భక్తులు చెబుతున్నారు. వాస్తవానికి విషపురుగులైన తేళ్లు కుట్టినట్లైతే ఆ నొప్పి భరించలేని విధంగా ఉంటుంది. దీనికి వైద్యుల దగ్గర తగిన వైద్యం తీసుకోకపోతే కొన్ని సందర్భాల్లో ప్రాణాలను కూడా కోల్పోవాల్సి వుంటుంది. అలాంటిది ఇక్కడి భక్తులు చేతులతోనే తేళ్లను పట్టుకొని స్వామి వారికి కానుకలుగా సమర్పిస్తూ అబ్బురపరుస్తున్నారు. ఈ పూజా కార్యక్రమాలు విశేషంగా ప్రాచుర్యం పొందడంతో ఒక్క కోడుమూరు వాసులే కాక జిల్లా వాసులు,ఇతర జిల్లాల ప్రజలు కూడాఇక్కడికి తరళివస్తూ ఈ వి ంత ఆచారాన్ని తిలకిస్తున్నారు.కాగా ప్రతి ఏటా శ్రావణమాసంలో వచ్చే మూడవ సోమవారం రోజున కొండల రాయుడికి ఈ ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో ఆలయ ప్రతినిధులు కోడుమూరుకి చెందిన రాంమనోహర్‌రెడ్డి ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## కులమతాలకతీతంగా స్వాతంత్ర్య వేడుకలను జరుపుకోవాలి

**-ఆవాజ్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎ సుభాన్**




సమావేశంలో మాట్లాడుతున్న ఆవాజ్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎ సుభాన్

**కోడుమూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** కులమతాలకతీతంగా అందరూ కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకోవాలని ఆవాజ్‌కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఎ సుభాన్ కోరారు. అజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆవాజ్ కమిటీ నాయకులు ఆర్ ఖాజా, మహమ్మద్ ముస్తఫా అధ్యక్షతన స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం ఆవాజ్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ.సుభాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదేళ్ల కాలం నుండి పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికిఇప్పుడు స్వాతంత్రం మీద ఎనలేని ప్రేమ పుట్టుకొచ్చిందన్నారు.దేశంలో స్వాతంత్రం వచ్చిన రోజు నుంచి ఈ రోజువరకు ప్రజలందరూ ఎంతో సంబరంగా స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటున్నారని, అయితే ప్రస్తుత బిజెపి పాలకులు ఇప్పుడేదో కొత్తగా జరుగుతున్నట్టు గొప్పలు చెపు ్కకుంటూ తిరుగుతున్నారని ఆయన విమర్శించారు.అసలు స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమాత్రం లేదని ఆయన పేర్కొన్నారు.స్వాతంత్రం కోసం ఈ దేశంలో అందరితోపాటు ముస్లింలకు సంబంధించినటువ ంటి ఉలమాలు, పండితులు, మేధావులు, మహిళలు ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని ఆయన చెప్పారు.అబ్దుల్ కలాం ఆజాద్ లాంటి మహనీయులు దేశం కోసంచేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. ఈ పోరాటంలో భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, నేతాజీ సుభాస్‌చంద్రబోస్, టిప్పు సుల్తాన్ లాంటి ఎందరో మహానుభావులతో కలిసి ముస్లింలు స్వాతంత్ర కోసం పోరాడారని ఆయన తెలియజేశారు.అలాంటి స్వాతంత్ర్య సమర వీరులను, వారి త్యాగాలను మనమంతా కొనియాడాలని సుభాన్ పిలుపునిచ్చారు. హాఫీజ్, అబ్దుల్ అజీమ్ సాబ్‌లు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక నాయకులు, మేధావులు,పండితులు అందరూ కూర్చొని ఈ దేశం లౌకిక దేశం, ఇక్కడ విభిన్న కులాలు ఉన్నాయి కాబట్టి ఎవరికి నచ్చిన రీతిలో వారు ఉండొచ్చని ఆరోజున రాజ్యాంగంలో పొందుపర్చడం జరిగిందన్నారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దేశం హిందూ దేశం, ఇక్కడహిందువులే ఉండాలి, మేము చెప్పిన తిండే తినాలి, మేము చెప్పిన బట్టలే కట్టాలని ఏకపక్ష ధోరణి అవలంభిస్తున్నదని ఇది చాలా దారుణమని వారు విచారం వ్యక్తం చేశారు.అది కూడా ప్రత్యేకంగా ముస్లింల పైన ఈ కక్ష సాధింపు చర్య జరుగుతున్నదని వారు ఆరోపించారు.ఆవాజ్ కమిటీ నాయకులు మహమ్మద్ మాట్లాడుతూ ఈ దేశంలో ప్రతిపౌరునికి స్వతంత్రంగా బ్రతికే హక్కును, స్వేచ్ఛను రాజ్యాంగం కల్పించిందని చెప్పారు.దశాబ్దాల కాలం నుంచి లేని వివక్షత బిజెపి ప్రభుత్వం ఇప్పుడు తీసుకొచ్చి ప్రజలపై నిర్బంధాలు పెడుతున్నదని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఈ దేశంలో మూడు రంగుల జెండా ఉన్నది అంటే అది అన్ని కుల, మతాలకు ఆదర్శంగా ఉన్నటువంటిజెండా అని, అలాంటిది మూడు రంగుల జెండాను పక్కన పెట్టి ఒకే జెండా అనేటటువంటి సిద్ధాంతాన్ని ఈ దేశంలో తీసుకురావడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని ఆయన ఆరోపించారు.ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి కాబట్టి పార్టీలకు, కులమతాలకు అతీతంగా స్వాతంత్ర్య వేడుకలను అందరూ కలిసి మెలిసి ఐకమత్యంగా వైభవంగా జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు.కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నాయకులుహుస్సేన్ పీరా, మిన్నలా హుస్సేన్, అమీర్ భాయ్, కరీం భాయ్, చాంద్ బాషా, మౌజన్ ఖాసీం భాయ్, ఫారుక్ బాషా, ఆటో ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి..

**కోసిగి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** కేంద్రంలో జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు సంబందించిన బిల్లుకు చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని ఎంఆర్‌పియస్ జిల్లా నాయకులు దుర్గప్ప, చింతకుంట నాగరాజులు డిమాండ్ చేసారు..శనివారం స్థానిక దుర్గమ్మ ఆవరణంలో ఎంఆర్‌పియస్ మండల కన్వీనర్ సామెల్, కో కన్వీనర్ ప్రకాష్, ఈరన్నల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా దుర్గప్ప, నాగరాజులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణను అమలుల్లోకి తీసుకొస్తామని హామీ ఎస్సీ ఉపకులాల మాదిగల ఓట్లను దండుకుని గద్దెనెక్కిన ప్రధాని మోడీ వర్గీకరణ విషయంలో మోసం చేసాదని ఆరోపించారు.. ఇప్పటికైపా పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు చొరవ చూపాలని లేనిచో వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగతో కలసి భారీ ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఉరుకుందప్ప, సునందరాజు, ఈరన్న, మూకయ్య, పరుశురాముడు, తిక్కయ్య, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు..

## నాడు-నేడు పనులను పరిశీలించిన ఈఈ

**వెలుగోడు, ఆగస్టు13,ప్రభాతవార్త :** వెలుగోడు మండలంలోని పట్టణంలోని పాఠశాలలోని చేపట్టిన నాడు-నేడు పనుల పురోగతిని శనివారం అర్‌డబ్ల్యుఎస్ ఈఈ మనోహర్, డీఈ శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా వెలుగోడు పట్టణంలోని ఎంపీయుపీ(ఉర్దూ), ఎంపీపీ 4వ వార్డు పాఠశాల నాడు-నేడు పనులు, వాటిని సంబందించిన పాఠశాల సీలింగ్ యొక్క స్థితిగతులను పరిశీలించారు. అలాగే అయా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి పనులను సకాలం పూర్తి చేయాలన్నారు. పనులకు సంబందించిన మెటీరియల్‌కు ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బ్రహ్మంనాయక్, ఏఈ పక్కీరయ్య, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించండి

**-థాంక్యు సిఎం కార్యక్రమానికి జిల్లా కలెక్టరు అహ్వానం**

**నంద్యాల హాస్పటల్, ఆగస్టు 13, ప్రభాతవార్తః** నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలని క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు నంద్యాల జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్‌కు వినతిపత్రం అందజేశారు. క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ తెలుగు ఉభయరాష్ట్రల సెంట్రల్ కమిటీ వ్యవస్థాపక ప్రదాన కార్యదర్శి మన్నెం జానయ్యమాట్లాడుతూ నంద్యాల జిల్లాలో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్‌కు స్థలాన్ని కేటాయించాలని స్థలం లేకపోవడంతో పట్టణంలోని క్రిస్టియన్ మతస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాస్టర్లకు గౌరవవేతనం అందించడంతో వారు వారి కుటుంబీలకుతో ఆనందంతో తమ జీవనాన్ని గడుపుతున్నారని తెలిపారు. ఈసందర్భంగా వారు ముఖ్యమం త్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ రాజ, రమేష్, చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు చుక్కు కిరన్‌కుమార్, మొట్టె పెద్ద వుశేని తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ది చెందుతున్నదానికి చిహ్నామే కుంట వద్ద జెండా ఆవిష్కరణ - పిడి



**కోవెలకుంట్ల, ఆగస్టు 13,ప్రభాతవార్త :** మన దేశం సంపదను పెంచుకోవడముతో పాటు అబివృద్ధిలో ఇతరులలకు ఎన్నడుతీసి పోమని చాటి చెప్పడానికే కుంటల వద్ద జాతీయ జెండాలను అవిస్కరిస్తున్నా మని డ్వామా పిడి సలీంబాష అన్నారు. శనివారము కోవెలకుంట్ల లోని జంగారెడ్డి కుంట వద్ద జాతీయ జెండాను చేత పూని విద్యార్థులు ర్యాలీ చేశారు. అనంతరము చాలా పొడవైన జెండాను ప్రదర్శించారు. ఈసందర్భముగా పిడి మాట్లాడుతూ గతానికి బిన్నంగా ఈసారి అఫీసుల్లో కాకుండా పంట పొలాల్లో కు ంట వద్ద జెండాను అవిస్కరించాలని ప్రభుత్వం అదేశాలు జారీ చేయడము గత మూడు రోజులుగా 75వ స్వాతంత్ర ఉత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓఅర్డి రాదిక, ఎపిడి సాంబశివరావు, టిఎ జయబారత్‌రెడ్డి ఈసి మక్బుల్‌వుశేని తదితరులు పాల్గొన్నారు.

## అజాదీకా అమృత్ వేడుకలు పకడ్బందిగా నిర్వహించాలి

**నంద్యాల విద్య, ఆగస్టు 13, ప్రభాతవార్తః** జిల్లాలో ఈనెల 15వ తేదిన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బొమ్మలసత్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే ఆగష్టు 15 వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్ పేరెడ్ గ్రౌండ్‌లో జరిగే ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రతిక్షణం అప్రమత్తంగా వ్యవహారించాలని వేడుకలకు స్వాతంత్ర్య సమరయోధులు, వివిఐపిలు, విఐపిలు, ముఖ్య అధికారులు, ప్రజలు అధిక సంఖ్యఓ పాల్గొంటారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హాజరై త్రివర్ణ పతాకాన్ని అవిష్కరిస్తారని పేర్కొన్నారు. అనంతరం ప్రసంగం స్వాతంత్ర్య సమరయోధులతో పరిచయ కార్యక్రమంలో మాస్‌డ్రిల్, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రసంశపత్రాలు ఉంటాయన్నారు. అన్నిశాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇనుపడింపచేసేలా శకటాలను, ఎగ్జిబిషన్ స్టాళ్ళను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఓను అదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎపీఎస్‌పిడిసిఎల్ ఇంజనీర్లను అదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు,డిఐపిఆర్ఓ జయరావు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ రమణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 4450 జాతీయ పతాకాలు పంపిణీ చేసిన ఎంపిడిఓ వెంకటరమణ

**పగిడ్యాల, ఆగస్టు 13, ప్రభాతవార్త :** అజాతీగా అమృతమహోత్సవంలోభాగంగా 75వ స్వాతంత్ర్యవేడుకల్లో జాతీయ పతాకాలతోపాటు కర్రలను ఎంపిడిఓ వెంకటరమణ శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వెంకటరమణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాలు, కర్రలు వాలంటీర్లకు అంజేయడం జరుగుతుందన్నారు. వారు ఇంటింటికి వెళ్లి వాటిని అందజేస్తారన్నారు. కావున జాతీయ భావం పెంపొందించి, దేశభక్తినిచాటిచెప్పేందుకు అజాతీకా అమృతమహోత్సవ్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కావున ప్రతి ఒక్కరు ఇండ్లపైన జాతీయ పతాకం ఎగురవేయడం తమ బాధ్యతగాభావించాలనీ ప్రజలను ఎంపిడిఓ వెంకటరమణ కోరారు.

## ఆజాదికా అమృత్ మహోత్సవ్‌పై ర్యాలీ

**ఆదోనిలీగల్, ఆగస్టు13, ప్రభాతవార్త ;** 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆజాదికా అమృత్ మహోత్సవ్, హర్‌ఘర్ తిరంగా అనే కార్యక్రమాలను దేశమంతా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మరియు గ్రంథాలయ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోవిందరాజులు అధ్యక్షతన జరిగింది. కళాశ్రాలలో జాతీయ జెండాలతో అధ్యాపకులు, విద్యార్థులు ర్యాలీగా ముందుకు వెళ్లారు. ఈ ర్యాలీలో జాతీయ జెండాలు చేతబట్టి, స్లోగన్స్ ఇచ్చుకుఉంటూ, విద్యార్థులు, అధ్యాపకులు పట్టణంలోని పలు వీధుల్లో ర్యాలీ చేపట్టారు. 'ఇంక్విల్యాబ్ జిందాబాద్...బోలో స్వతంత్ర్య భరతమాతాకి జై అంటూ వందేమాతరం మరువద్దు, స్వాతంత్ర్య సమరయోధులను మరవద్దు, సారేజహాసి అచ్చా హిందుస్థాన్ హమారా అనే నినాదాలు చేస్తూ ముందుకెళ్లారు. నేడే 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిఒక్కరు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాబా, బడేసాబ్, సూర్యబాబు, నరసింహులు, రామాంజనేయులు, కాంతమ్మ, ఈరన్న, శ్రీనివాసులు, భోదనేతర సిబ్బంది రాజ్‌కుమార్, శ్రీనివాసులు, బాష, సాదిక్‌బాషా, శాంతమ్మ, చెన్నమ్మ, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపిహెచ్‌ఏల కౌన్సింగ్ ప్రక్రియ వాయిదా

**కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 13, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా వైద్యఆరోగ్యశాఖ యందు ఎంపిహెచ్‌ఏ (ఎఫ్)లను సచివాలయానికి పంపడానికి ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ ప్రక్రియ వాయిదా వేయడమైంది. ఇందులో ప్రధానంగా 20 నుంచి 25 సంవత ్సరాల పాటు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించిన వారిని నేడు జిల్లా సరిహద్దుల్లో ఉన్నటువంటి గ్రామ వార్డు సచివాలయాలకు పంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించడమైంది. వీరి సర్వీసు, వయసు, ఆరోగ్య పరిస్థితులు, పిల్లల పాఠశాలలు, కళాశాలల విద్యాసంవత ్సరం మధ్యలో ఈవిధంగా పంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించడమైంది. శనివారం కడప ప్రాంతీయ సంచాలకులు వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఎంపిహెచ్ఎస్ (ఎఫ్) నుండి పిహెచ్ఎన్ (ఎన్‌టి) ప్రమోషన్ కౌన్సిలింగ్ జరుగుతున్నందున అక్కడ ఏర్పడే ఖాళీల్లో సీనియర్ ఎఎన్ఎంలను ప్రమోషన్ ప్రక్రియ త్వరగా జరుపుతామని తెలిపిన కారణంగా శనివారం జరిగే కౌన్సిలింగ్ వాయిదా వేయాలని, ముఖ్యమంత్రి సచివాలయ ఉద్యోగులక బదిలీలు జరుపుతామని హామి ఇచ్చిన నేపధ్యంలో అందరికి కలిపి ఒకేసారి జీరో కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరడమైంది. కార్యక్రమానికి ఎపీ ఎన్‌జిఓస్ జిల్లా అసోసియేట్ ప్రసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి, నంద్యాల తాలూక కార్యదర్శి బిసి ఉశేన్‌రెడ్డి, కోడుమూరు తాలుక కార్యదర్శి పి కృష్ణారెడ్డి, ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన అధునిక నృత్యాలు



**నంద్యాల, ఆగస్టు 13, ప్రభాతవార్త :** కళారాధన నంద్యాల అధ్వర్యంలో దేశస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా విభిన్న రకాల అధునిక నృత్యాలు పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ కార్యదర్శి కూర ప్రసాద్, యుసుఫ్‌తో పాటు కళారాధన అధ్యక్ష ప్రధానకార్యదర్శి డా.మధుసూధన్‌రావు, డా.రవికృష్ణ, నిర్వాహక కార్యదర్శి ప్రసాద్, మున్నా,రామచంద్ర, మధు, జిలాని, తదితరులు పాల్గొని ప్రసంగించారు. పోటీలలో సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో అధునిక సోలో బృంద నృత్యాల పోటీలు నిర్వహించారు. పోటీలకు విజయవాడకు చెందిన శ్రీమన్ననారాయణ న్యాయనిర్ణేతగా వ్యవహారించారు. అధనిక నృతా ్యలు అహుతులను విశేషంగా అలరించాయి. ప్రత్యేకమైన దుస్తులలో చక్కటి హావభావాలతో వేగవంతమైన అధునిక సంగీతానికి అనుగుణంగా చేసిన నృత్య విన్యాసాలతో బాలల ప్రతిభ విశేషంగా అకట్టుకుంది. వివిద ప్రాంతాల నుంచి వచ్చిన బాల బాలికలు అధునిక ప్రాంతీయ సంగీత భావాలకు అనుగుణంగా చేసిన నృత్యాలు ప్రేక్షకులను అకట్టుకున్నాయి. గెలుపొందిన చిన్నారి నృత్యకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు పంపిణి చేశారు ఆదివారం టౌన్‌హాల్‌లో దేశభక్తి నృత్యపోటీలు ఉంటాయి. కళాభిమానులు, కళాకారులు అసక్తికలిగిన అందరు ఈ నృత్య ప్రదర్శనను తిలకించాలని కోరారు.

## భారీ జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

**కోడుమూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** పట్టణంలోని న్యూ విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు శనివారం భారీ జాతీయ జెండాతో రాలీ నిర్వహించారు.అజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విశ్వవాణి స్కూల్ విద్యార్థినీ-విద్యార్థులుఈ ర్యాలీ నిర్వహించారు.మండల విద్యాధికారి జి.అనంతయ్య ర్యాలీని ప్రారంభించి విద్యార్థినీ-విద్యార్థులతో పాటు ర్యాలీలో పాల్గొన్నారు. 150 అడుగుల భారీ జాతీయ పతాకంతో పట్టణంలోని బేపారం వీధి, మెయిన్ బజార్, తేరుబజార్, పాత బస్టాండ్ మీదుగా కోట్ల సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థినీ-విద్యార్థులు దేశభక్తి గేయాలు, మహనీయుల నినాదాలు చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ అనంతయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు.మహనీయుల యొక్కగొప్పతనాన్ని తెలుసుకోవాలని, కష్టపడి బాగా చదివి ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.పుస్తక పఠనం, మంచి నడివడిగా ఉంటే చదువులలో మొదటి స్థానం సంపాదించుకోవచ్చన్నారు.కార్యక్రమంలో స్కూల్‌ప్రిన్సిపాల్ ఖలీల్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, గిద్దయ్య, ఉపాధ్యాయులు ఈశ్వర్, రవి, కల్పన, జ్యోతి, మీనా, రెహనా, భారతి, మహేశ్వరి, రమీజా, రబియా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయజెండాలు పంపిణీ

**వెలుగోడు, ఆగస్టు13,ప్రభాతవార్త :** వెలుగోడు మండలంలోని అయా గ్రామాలలోని సచివాలయ కార్యదర్శులకు జాతీయజెండాలను ఎంపీపీ లాలం రమేష్ శనివారం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వెలుగోడు మండలంలోని 6133 మంది ఫించన్‌లబ్దిదారుల ఇంటికి ఒక జాతీయజెండా చొప్పున అయా సచివాలయ కార్యదర్శులకు అందజేయడం జరిగిందన్నారు. కార్యదర్శులు వాలంటీర్ల ద్వారా వారికి వెంటనే పంపిణీ చేయాలని అదేశించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 75వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా అజాదికా అమృత్ మహోత్సవ పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఉమర్, కార్యదర్శులు సుంకన్న, చౌడయ్య, అపర్న, హసన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందాం - సర్పంచ్



**బండిఆత్మకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్తః** కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా బండిఆత్మకూరు మండలంలోని పార్నపల్లె గ్రామసర్పంచ్ షెక్ షబ్బీర్ అహమ్మద్, వైస్ సర్పంచ్ రామలింగేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో గ్రామంలో జాతీయ పతాకాలను పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భారతదేశం బ్రిటీష్ పరిపాలన విముక్తికోసం ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయడంతో భారతదేశానికి స్వాతంత్ర్యం దక్కిందన్నారు. ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతిఒక్కరు ఘనంగా నిర్వహించుకోవాలని గ్రామంలో ప్రతిఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ, విఆర్ఓ, గ్రామ తలారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అజాదీకా అమృత్ మహోత్సవాలు

**కర్నూలు విద్య, ఆగస్టు 13, ప్రభాతవార్తః** అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా కర్నూలులోని గాయత్రి ఏస్టేట్ నారాయణ స్కూల్ నందు 75వ స్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా పాఠశాల ఏజిఎం రమేష్, దుర్గాలక్ష్మీలు మాట్లాడుతూ దేశసమైక్యతను చాటిచెప్పి దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యంగా విద్యార్థులు విద్యార్థి దశలోనే దేశభక్తి, మానవీయ విలువలు పెంపొందించే విధంగా మా విద్యాసంస్థలు ముందుటాయని తెలిపారు. విద్యార్థులు అందరు కలిసి భారత్‌మాతకి జై అంటూ నినాదాలుచేస్తు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. కొందరు విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో చూడముచ్చగా కనిపించారు. ఈకార్యక్రమంలో దుర్గాలక్ష్మి, ప్రిన్సిపల్ నిజేంద్రగౌడ్, కో-ఆర్డినేటర్ల రిహాన తదితరులు పాల్గొన్నారు.

## అమృత మహోత్సవంపై ర్యాలీ..


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు..

**కోసిగి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి నేతృత్వంలో పీడీ ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు..స్వాతంత్ర్య దినోత్సవనకు సంబందించి 75 వసంతాలు పూరైన సందర్భంగా దేశ ప్రగతిని చాటి చెప్పేలా ప్రతి ఒక్కరు జాతీయ జెండాను చేతపట్టుకుని దానికి ప్రణమిల్లాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉపాధ్యాయులు తెలుపుతున్నారు.. కాగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేయాల్సిన ఈ అమృత్ మహోత్సవం కేవలం తూతూ మంత్రంగా నిర్వహించడం గమనార్హం.. కనీసం విద్యార్థులకు ఈజాతీయ జెండా పట్ల గౌరవం పెంపొందించే విధ ంగా కార్యక్రమాన్ని చేపట్టడంలో ప్రదానోపాధ్యాయులు విఫలమ య్యారని విద్యా వేత్తలు పేర్కొంటున్నారు.. ముఖ్యంగా గత వారం రోజుల క్రితం ఈ కార్యక్రమం ప్రారంభమయినప్పటికి చివరి రోజు ఇలా ర్యాలీ చేసి చేతులు దులుపుకోవడం బట్టి చూస్తే జాతీయ జెండాపై ఎంతటి గౌరవం ఉందో తెలుస్తోంది.. మరీ ఈ నెల 15వ తేదిన నిర్వహించాల్సిన స్వాతంత్ర్య వేడుకలు ఎలా నిర్వహిస్తారోనని విచారం వ్యక్తం చేస్తున్నారు..

## అటవీ సంపదను కొల్లగొడితే నేరం


అటవీ చట్టాల పై అవగాహన కల్పిస్తున్న సెక్షన్ ఆఫీసర్

**కొత్తపల్లె, ఆగస్టు13, ప్రభాతవార్త:** అటవీ సంపదను ఎవరైనా కొల్లగొట్టి దొంగ రవాణా చేపడితే అట్టి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సెక్షన్ ఆఫీసర్ జ్యోతిస్వరూప్ అన్నారు. శనివారం మండల పరిధిలోని శివపురం, శివపురం చెంచుగూడెం, కొత్తపల్లె గ్రామాలలో అటవీ సెక్షన్ల పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఉచ్చులు పెట్టినా మరియు జంతువులను వేటాడినా, అడవి పందులను చంపినా అట్టి వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ప్రజలను హెచ్చరించారు. అలాగే అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్లు, అటవీ ప్రాంతంలో నిప్పుపెట్టడం, అటవీ సంపదను దొంగరవాణా చేస్తే అట్టి వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీవోలు బాలయ్య, కృష్ణకాంత్, రాంబాబు, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యవేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనకు సిద్దమతున్న విద్యార్థినీలు

**పగిడ్యాల, అగస్టు 13, ప్రభాతవార్త :** అజాదీకా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 75వ స్వాతంత్ర్యవేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనేందుకు విద్యార్థినీలు సిద్దమవుతున్నారు. పగిడ్యాల మండలంలోనీ వివిధ జెడ్పీపాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు అయా పాఠశాల హెచ్‌ఎంలు వివిధరకాల పోటీలు, నిర్వహించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రములు పాల్గొనే విదా ్యర్థినీ విద్యార్థులు ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నారు. అయితే కొన్ని పాఠశాలలో విద్యార్థినీలు స్వతహాగా పాటలు పెట్టుకుని వారే నృత్యప్రధర్శనలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. శనివారం పడమర ప్రాతకోట జెడ్పీపాఠశాల విద్యార్థినీలు పాఠశాల అవరణంలో వేధికపై నృత్య ప్రదర్శన చేశారు. వారికి ఉపాధ్యాయులు తగిన సూచనలిచ్చారు. దేశభక్తిగేయాలకు సంబంధించిన నృత్య ప్రధర్శన చేసేందుకు విద్యార్థినీలు ఉత్సాహం చూపడం గమనార్హం.



నృత్యంచేస్తున్న విద్యార్థినీలు

## ప్రపంచ అవయవదాన దినోత్సవం


ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది

**కర్నూలు న్యూసిటీ, ఆగష్టు 13, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అవయవదానం యొక్క ప్రాముఖ్య గురించి ప్రపంచ అవయవదానదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా అడిషనల్ డిఎంఈఅండ్ సూపరింటెండెంట్ డా.జి.నరేంద్రనాథ్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రపంచ అవయవదాన దినోత్ససందర ్భంగా నర్సింగ్ విద్యార్థులు, వైద్యసిబ్బందితో ర్యాలీ నిర్వహించి ప్రతిఒక్కరు అవయవదానం చేయాలని ప్రజలకు సూచించారు. మనదేశంలో అవయవదానంపై అందరికి సరైన అవగాహన లేదు చనిపోయిన అనంతరం వారి మత సంప్రదాయాల ప్రకారం అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్నారు. దీన్ని వల్ల అవగాహన లేక బ్రెయిన్డెడ్ అయిన వ్యక్తి అవయవాలు మరోకరికి ఉపయోగపడడం లేదు. ఒక వ్యక్తి అవయవదానం చేసినట్లయితే వారు చిరంజీవులుగా మిగిలిపోయి మరియు పున:జన్మనిచ్చిన వారు అవుతారు. కార్యక్రమానికి అసుప త్రి నెఫ్రాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వెంకటపకీర్‌రెడ్డి, యూరాజి హెచ్‌ఓడి డా.సీతారామయ్య, నోడల్ ఆఫీసర్, అసుపత్రి అడ్మిస్ట్రేటివ్ డా.శివబాల నగాంజన్, నర్సింగ్ సిబ్బంది, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సాజని, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భాష్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకలు

**ఎమ్మిగనూరు ఆగష్టు13 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రిన్సిపల్ మాచాని కవిత ఆధ్వర్యంలో హర్ గర్ ఆజాద్ కా అమృత్ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సా ్వతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా విద్యార్థులు 75 వసంతాల ఆకారంలో కూర్చోని తమదేశ భక్తిని చాటుకున్నారు. ఎందరో మహనుభావులు పోరాట త్యాగాల ఫలితమే నేడు మనం దేశ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసుకోవాలని కోరారు. అలాగే భారతమాత బిడ్డలుగా మనం ప్రతి ఇంటి మీద త్రివర్ణ పతాకం ఎగరవేసి మన దేశభక్తిని ఎల్లలు దాటించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


75 వసంత ఆకారంలో విద్యార్థులు

## హోటల్ లోకి దూసుకెళ్లిన కారు..
### ఇద్దరు విద్యార్థులకు గాయాలు

**ఎమ్మిగనూరు క్రైం ఆగష్టు13 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ దగ్గర ఉన్న ఉషా హోటల్లోకి శనివారం మధ్యాహ్నం అదుపు తప్పి కారు దూసుకెళ్లింది. దీంతో అటుగా వెళ్లతున్న ఇద్దరు విద్యార్థుల పైకి దూసుకెళ్లిగా విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఒక్కసారిగా కారు హోటల్లోకి దూసుకెళ్లడంతో హోటల్ ముందు పార్క్ చేసిన రెండు ద్విచక్ర వాహనాలు ఒక సైకిల్, హోటల్ సామాగ్రి నుజ్జు నుజ్జు అయ్యాయి. గాయపడిన విద్యార్థులను స్థానికులు 108 ద్వారా ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.

## ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవాలు

**దేవనకొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో యువకులు, మేధావులు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఏపి శ్రీనివాసులు, వైకాపా నాయకులు శాంతికుమార్, మిలిటరీ జవాన్ శ్రీకాంత్, ఉచ్చీరప్పలు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా నినాదంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరేయాలని స్వతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని దీనిలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని ప్రతిఒక్కరు దేశభక్తిని చాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్, ముజీ, అలీపిరా, జగదీష్, బండ్లయ్య, చిన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా క్షేత్రగుడి శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం

**హోలహర్వి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** హోలహర్వి మండలంలోని ఆంధ్ర సరిహద్దు సమీపంలో కొలిచేవారికి కొంగుబంగారంలా వెలుగొందుతున్న క్షేత్రగుడి శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రావణమాసం మూడో శనివారం ఉదయం స్వామి వారి పాదాలున్న బాపురం కొండకు వెళ్లి నీళ్లతో పాదాలకు కడిగి పూజలు చేసి తిరిగి బాపురం దేవాలయంలో పూజలు చేసి ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకుని పూజలు చేస్తారు. సాయంత్రం ఆంజనేయస్వామి వారికి వల్లకోత్సవం, రథోత్సవం అర్చకులు సీతారాముడు, కోదండ రాముడు, ప్రహ్లాదలు నిర్వహించారు. ఈ వేడుకలను చూడడానికి కర్ణాటక, ఏపి రాష్ట్రాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, కాంతయ్యలు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో నూతన ఆంజనేయస్వామి 20అడుగుల విగ్రహానికి పూజలు చేశారు.

## ప్రతిఒక్కరు దేశభక్తి కలిగిఉండాలి

**పత్తికొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు దేశభక్తిని కలిగి ఉండాలని ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేష్మా కౌశర్, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్‌నాయక్‌లు అన్నారు. శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా పట్టణంలోని ఏపి మోడల్ స్కూల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు స్కూల్ పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం 75వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు 75వ సంఖ్య ఆకారంలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**హొళగుంద, ఆగస్టు 13, ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని ఎంపిడిఓ దాసునాయక్, మేజర్‌గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో పురవీధుల గుండా ర్యాలీగా బస్టాండ్ వద్దకు చేరుకున్నారు. అనంతరం ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా, సర్పంచ్ చలవాది రంగమ్మ తనయుడు పంపాపతి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ కురువ శేషప్పలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనుభావులు తమ ప్రాణాలను అర్పించారని వారి ఆశయాలు సాధించాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. అలాగే 150మీటర్ల జాతీయ జెండాను గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ భరత్‌మాతాకి జై అనే నినాదాలతో స్కూల్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం మల్లికార్జునగౌడ్, ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ సిద్దయ్య, హమీద్, సలాం, సుభాన్, ఖాదర్‌భాషా, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఇంటిపై జాతీయ జెండా ఎగరాలి - ఎంపీపీ సంజీవరెడ్డి

**బండిఆత్మకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:** అజాధీకా అమృత్ మహోత్సవంలో భాగంగా పద్రాగష్టు నాటికి ప్రతిఇంటిపై జాతీయ జెండా ఎగరాలి అనే ధృడసంకల్పంతో శనివారం మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి అధ్వర్యంలో 6183 జాతీయ పతాకాలను మండలంలోని ప్రతిగ్రామ సచివాయానికి పంపిణి చేయడం జరిగిందన్నారు. అయా గ్రామ వాలంటీర్ల ద్వారా ప్రతిపెన్షనర్ ఇంటిపై జాతీయపతాకం రెపరెపలాడాలన్నారు. రాబోయే స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతిఒక్కరు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఎందరో త్యాగధనుల ఫలమే నేడు మనం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యాలయ ఎఓ అనిఫ్‌ఖాన్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌ప్రసాద్ శర్మ, పంచాయితీ సెక్రటరీలు అబ్దుల్‌హాక్, శేషకుమారి, రామచంద్రుడు, నాగజ్యోతి, రామగోపాల్‌రెడ్డి, చక్రదర్, సుహాసుని, మండల వైకాపా నాయకులు మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, పెద్దదేవులాపురం కృష్ణారెడ్డి, దూదేకుల బాబు, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కెరె హనుమప్ప స్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో హనుమప్పస్వామి

**హొళగుంద, ఆగస్టు 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా గ్రామంలో మహిమ గల శ్రీ కెరె హనుమప్ప స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో భాగంగా జలాభిషేకం, రుద్రాభిషేకం, మహామంగళారతినిచ్చారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంకాలం స్వామి వారికి మేళతాళాలతో, డ్రమ్స్‌తో ఊరేగించి గ్రామంలోని స్వామిని తీసుకొచ్చి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామితో పూజలు నిర్వహించారు.

## మహాసభలు జయప్రదం చేయండి


మాట్లాడుతున్న సిపిఐ కార్యవర్గ సభ్యులు విరుపాక్షి

**ఆలూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ఈ నెల 26, 27, 28తేదీల్లో విశాఖ పట్నంలో జరుగు సిపిఐ 27వ రాష్ట్ర మహాసభలు మరియు సిపిఐ 24వ జాతీయ మహాసభలను అక్టోబరు నెల 14 నుండి 18వ తేదీ వరకు జరుగు మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విరుపాక్షి, జిల్లా సమితి సభ్యులు భూపేష్‌లు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని గెస్ట్‌హౌస్ నందు సిపిఐ పట్టణ కార్యదర్శి మునిస్వామి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఐ బడుగు, బలహీన వర్గాలదళిత మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించే పార్టీ కమ్యునిస్టు పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. రాష్ట్ర మహాసభలు విశాఖపట్నం, జాతీయ మహాసభలు విజయవాడలో జరుగుతాయన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసిపి, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు అవలంభిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలపై, పెరిగిన విద్యుత్, బస్సు, పెట్రోల్, డీజిల్ తదితర సమస్యలపై భవిష్యత్తు కార్యక్రమం పోరాటాలకు వేదిక కానుందన్నారు. సిపిఐ జాతీయ మహాసభలు విజయవాడలో అక్టోబరు 14నుండి 18వరకు జరుగు మహాసభలకు అత్యధిక సంఖ్యలో ప్రజలు, కార్మికులు, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి హోతూరప్ప, జిల్లా సమితి సభ్యులు బోయబొతరాళ్ల గ్రామ సర్పంచ్ రవి, ఆలూరు మండల సహాయ కార్యదర్శి రామాంజినేయులు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్వర సమస్యల పరిష్కారానికి లోక్‌అదాలత్ ఏకైక రాజీమార్గం


కేసులు పరిష్కరిస్తున్న జిల్లా 2వ అదనపు జడ్జి భూపాల్‌రెడ్డి

**ఆదోనిలీగల్, ఆగస్టు13, ప్రభాతవార్త ;** వివిధ కేసుల్లో వచ్చిన బాధితుల సత్వర సమస్యల పరిష్కారానికి లోక్‌అదాలత్ ఏకైక మార్గమని ఆదోని 2వ అదనపు జిల్లా జడ్జి జి.భూపాల్‌రెడ్డి, 2వ అదనపు జూనియర్ సివిల్ సడ్జిలు వి.వి.లక్ష్మిలు అన్నారు. శనివారం ఆదోనిలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో మండల న్యాయసేవా అధికార న్యాయవిజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని వివిధ గ్రామాలకు చెందిన కేసులు బాధితులు జడ్జి ముందు హాజరై రాజీమార్గం ద్వారా పరిష్కరించుకున్నారు. రాజీమార్గం ద్వారా 407 కేసులు పరిష్కారమయ్యాయి. క్రిమినల్ కేసులు 202, సివిల్ కేసులు 15, డీవీఎల్ 02, భరణం కేసులు 05, మోటార్ యాక్సిడెంట్ కేసులు 03, చెక్‌బౌన్స్ కేసులు 16, అడ్మిషన్ కేసులు 162 పరిష్కారమయ్యాయి. కోర్టుల చుట్టూ యేళ్ల తరబడి బాధితులు తిరగకుండా రాజీమార్గాన్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరిధర్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 1000 అడుగుల జాతీయ జెండా ర్యాలీ

**కర్నూలు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** శ్రీ సాయి క్రిష్ణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్రాన్ని సాధించి 75 సంవత్సరాలు ముగిసిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం పచ్చ జెండా ఊపి 1000 అడుగుల జాతీయ జెండాను శ్రీ సాయి క్రిష్ణ జీశ్రీమతి థెరిస్సా డిగ్రీ కళాశాల, ఏ-క్యాంప్ నుండి కలెక్టరేట్ ఆఫీస్ మీదుగా రాజ్ విహార్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో విద్యార్థులు జాతీయ నినాదాలు త్రివర్ణ పతాక వస్త్రధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ గోవర్ధన్ రెడ్డి, రోసీ రెడ్డి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్స్ జానీ భాష, సుందర్ రాజు మరియు అధ్యాపక బృందం పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రజాసమస్యలను పరిష్కరించాలి


మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**పత్తికొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్యలు అన్నారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో సిపిఐ పట్టణ సమితి సమావేశం పట్టణ సహాయ కార్యదర్శి ఎంకె సుంకన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో వికె ఆదినారాయ ణరెడ్డి నగర్, దిద్దిచేను కొట్టాల కాలనీలలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, విద్యుత్, తాగునీటి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పార్టీ ప్రజా సంఘాలను దశలవారిగా బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరు విస్తృతంగా కృషి చేయాలన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఈ నెల 16నుండి 22వ తేదీ వరకు ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో పట్టణంలో అన్ని వార్డులు తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని 23న ఆర్డీఓ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల, పట్టణ కార్యదర్శులు రాజాసాహెబ్, రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదరి ్శ కారుమంచి, జిల్లా సమితి సభ్యులు సురేంద్రకుమార్, కారన్న, తిమ్మయ్య, కృష్ణయ్య, నాయకులు నెట్టికంటయ్య, గుండుబాష, నాగేంద్ర, శ్రీనివాసులు, పులిశేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**మద్దికెర, ఆగస్టు 13, ప్రభాతవార్త :** భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆపద్బాంద సేవా సమితి ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు సేవాసమితి అధ్యక్షులు చొక్కా సునీల్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మద్దికెర మండలంలోని వివిధ పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులు తెలుగు మరియు ఇంగ్లీష్ భాషలలో 75సం॥ల స్వతంత్ర భారతదేశంలో శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి, అవరోధాలు, విద్యార్థుల పాత్ర గురించి అలాగే ప్రజాస్వామ్యంలో భిన్నత్వంలో ఏకత్వం లౌకికవాదం, రాజ్యాంగ స్పూర్తిల గురించి వ్యాసరచన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అంశానికి మూడు బహుమతులు పాఠశాలకు ఒక బహుమతి ఉంటుందన్నారు. 6నుండి 10వ తరగతి విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులన్నారు. ఆదివారం ఉదయం 9.30గంటలకు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఫోర్జరీ సంతకాలు చేసిన వారి పై కేసు నమోదు

**బనగానపల్లెరూరల్, ఆగస్టు13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ పంచాయతీ కార్యదర్శి షేక్ ఖలీల్ బాషా తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బనగానపల్లె ఎస్ఐ శంకర్ నాయక్ శనివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు బనగానపల్లె మండలం బనగానపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ కంటము భూమి సర్వే నంబర్ 147/2బి1 నందు 18 మంది వ్యక్తులు బనగానపల్లె పంచాయతీ కార్యదర్శి సంతకము ఫోర్జరీ చేసి ఎన్‌వోసీ సర్టిఫికెట్ తయారుచేసి బనగానపల్లె మండలం మరియు అవుకు మండలంలోని వ్యక్తులకు ఇచ్చి సదరు ఎన్‌వోసీ ద్వారా ప్రభుత్వ భూమిని వారి పేరు పై ఒక్కొక్కరు 3 నుంచి 5 సెంట్ల స్థలం మొత్తం 29సెంట్లు స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వారందరూ నకిలీ ఎన్‌వోసీ తయారుచేసుకుని ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వమును మోసంచేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు 18మంది వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శంకర్ నాయక్ తెలిపారు.

## హార్ ఘర్ తిరంగా జెండాల పంపిణి పెన్షన్ దారులకు మాత్రమే


పెన్షన్ దారులకు జెండా

**మహానంది, ఆగష్టు 13, ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ప్రతిఇంటిపై జాతీయ జెండా ఎగరాలని మహోన్నత కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపట్టిన ఈకార్యక్రమానికి వాస్తవపరిస్థితుల్లో అశించినస్థాయిలో జెండాల పంపిణి జరగలేదు. మండలంలోని సుమారు 13 గ్రామ పంచాయితీలకు గాను కేవలం 5 వేల జాతీయ జెండాలు మాత్రమే పెద్ద చర్చనీయాంశంగా మారింది. జాతీయజెండాల పంపిణి కేవలం పెన్షన్ దారులకుమాత్రమే వాలంటీర్ల ద్వారా పంపిణి చేయడం జరిగింది. కేవలం 5 వేల జెండాలు రావడంతో అధికారులు చేసేది ఏమిలేక ఉన్నవాటితోనే మమ అనిపించారు. ఈవిషయంపై ఎంపిడిఓను వివరణ కోరగా మహానంది మండలానికి 5 వేల జాతీయజెండాలు మాత్రమే వచ్చాయి వాటిని వాలంటీర్ల ద్వారా పంపిణి చేయడం జరిగిందని వివరణ ఇచ్చారు.

## వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో 102 కేసులు రాజీ పరిష్కారం

**వెల్దుర్తి, ఆగస్టు13, ప్రభాతవార్త :** డోన్ కోర్టు నందు శనివారం నిర్వహించిన మెగాలోక్‌ఆదాలత్‌లో వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి 102 కేసులు, 3 కేసులు భార్యభర్తలవి రాజీ అయ్యాయని వెల్దుర్తి ఎస్సై రామమోహన్‌రెడ్డి అన్నారు. కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్థ్‌కౌశల్ ఆదేశాల మేరకు గత 10 రోజుల నుంచి మోగా లోక్‌ఆదాలత్‌కు సంబంధించి కేసుల్లో ఉన్న వారికి కర్నూలు దిశ సిఐ కళావెంకటరమణ, వెల్దుర్తి సిఐ యుగంధర్‌లు అవగాహన కల్గించి రాజీ చేసేందుకు సత్వర న్యాయమేళా కౌన్సెలింగ్ ఉత్సవ కార్యక్రమం నిర్వహించామన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు13, ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా)శనివారంనాడు ఓ.రంగమణి మరియు వారి బృధం, హైదరబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వినాయకస్తుతి, శివతాండవస్తోత్రం, ఓం నమ:శివాయ తదితర గీతాలకు వైష్ణవి, మదుమిత, సిరివెన్నేల, సువిధ, నిగమ తదితరులు నృత్యప్రదర్శన చేసారు. శ్రీసా ్వమిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## మానవతా సంస్థ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



**కోవెలకుంట్ల, ఆగస్టు 13, ప్రభాతవార్త :** 75వ స్వాతంత్ర వేడుకలను వాడ వాడి ఇంటింటా జరుపాలని కేంద్రము అదేశాలు జారీ చేయడము మూడు రోజుల ముందునుండే జెండాను చాలా చోట్ల అవిస్కరిస్తున్నారు. అందులో బాగంగా మానవతా సేవా సంస్థ కార్యాయంలో శనివారము ఉదయము డాక్టరు వెంకటేశ్వరరెడ్డి మువ్వన్నెల జెండాను అవిస్కరించారు. ఈసందర్బముగా త్యాగమూర్తులను స్మరించుకున్నారు. ముఖ్యంగా ఉయ్యాలవాడ వీర నరసింహారెడ్డి తెగింపు తెల్లదొరలపై చేసిన తిరుగు బాటును ఈసందర్బముగా మననము చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జివిసుబ్బారెడ్డి కార్యదర్శిరిటైర్డ్ ఉపాధ్యాయులు రామచంద్రరాజు ,జనార్దనశెట్టి, దాదురా మసుబ్బారెడ్డి, శివశంకరరెడ్డి కే నాగేశ్వరరావు, సూర్యనారాయణరెడ్డి రామచంద్రారెడ్డి, వెంకటసు బ్బారెడ్డి మద్దిలేటి, కెవిసుదాకరరెడ్డి జివిప్రసాదరెడ్డిసిద్దక మురళీమోహన్‌రెడ్డి మల్లికార్జురావు పాల్గొన్నారు.

## ఏపీఆర్ఎస్ఏ డోన్ డివిజన్ అధ్యక్షులుగా పోతుల ప్రసాద్‌బాబు ఏకగ్రీవం



**అవుకు, ఆగస్టు13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డోన్ డివిజన్ ఎన్నికలను ఎలక్షన్ ఆఫీసర్ మాధవ మరియు అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ విజయ్‌శేఖర్‌ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో 11 మంది గల ప్యానల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీఆర్ఎస్ఏ డోన్ డివిజన్ అధ్యక్షులుగా అవుకు డిప్యూటీ తహసీల్దార్ అయిన పోతుల ప్రసాద్‌బాబును ఎన్నుకున్నారు. అలాగే వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీదేవి, మారుతిలను అలాగే సెక్రటరీగా సత్యదీప్, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎం.కిశోర్ కుమార్‌రెడ్డి, ట్రెజరర్‌గా పెనుగొండ మధు అలాగే జాయింట్ సెక్రటరీలుగా ఇమామ్, వలిలను, ఈసీ మెంబర్‌గా ప్రవీణ్, నాగ అశోక్ నాయుడు, డీసీ మెంబర్‌గా అవుకు జూనియర్ అసిస్టెంట్ అయిన మదార్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు గౌరవాధ్యక్షులుగా ఏపీఆర్ఎస్ఏ ఎలక్షన్ చైర్మన్ కామేశ్వరరెడ్డి, కన్వీనర్ రామచంద్రరావు మరియు ఏపీఆర్ఎస్ఏ స్టేట్ ట్రెజరర్ దిలీప్ కుమార్‌రెడ్డిలు వ్యవహరించారు. ఏకగ్రీవంగా ఎంపికైన అధ్యక్షులు పోతుల ప్రసాద్‌బాబును డోన్ డివిజన్ ఆర్డీవో వెంకటరెడ్డి అభినందించారు. అలాగే మిగిలిన వారికి కూడా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్‌కు సంబంధించిన ఎలాంటి సమస్యలు వచ్చినా అసోసియేషన్ తరుపునా పోరాడాలని అలాగే ప్రతిఒక్కరు అసోసియేషన్‌లో కలసిమెలసి ఉండాలని తెలిపారు. అంతేకాకుండా అసోసియేషన్‌కు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైనవారు ఆర్డీవోను ఘనంగా సన్మానించారు.

## టమోటపంటకు గిట్టుబాటు ధర కల్పించాలి - ఏపి రైతు సంఘం

**వెల్దుర్తి, ఆగస్టు13, ప్రభాతవార్త :** స్థానిక పాతబస్టాండ్‌లో టమోట పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోలో ఏపి రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జగన్నాథం, మండల సిపిఐ కార్యదర్శి క్రిష్ణ, రైతుసంఘం నాయకులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టమోట పంటను పండించిన రైతులకు గిట్టుబాటు ధరను రాష్ట్రప్రభుత్వమే కిలో రూ.40 రుపాయలు తీసుకోవాలని చెప్పారన్నారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాటిని నిరోధించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. పత్తికొండలో టమోట జ్యూస్ ఫాక్టరీ ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు మాధవక్రిష్ణ, సిపిఐ నాయకులు డి.రాజు, మాధవస్వామి, చిన్నమాదులు, వెంకటేశ్వర్లు, శేషు, రైతులు భాస్కర్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్‌లో 165 కేసులు పరిష్కారం



పత్రాలను అందజేస్తున్న జడ్జీ

**నందికొట్కూరు,ఆగస్టు 13, ప్రభాతవార్త:** జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 165 కేసులు పరిష్కారం అయినట్లుగా సీనియర్ సివిల్ జడ్జీ పి.రాజరామ్, జూనియర్ సివిల్ జడ్జీ తిరుమలరావు తెలిపారు. శనివారం జరిగిన మెగా లోక్ అదాలత్‌లో చెక్‌బోన్స్ కేసులు 3, సివిల్ కేసులు 6,భార్యభర్తల కేసు 1, క్రిమినల్ కేసులు 155 పరిష్కారం అయినట్లుగా ఆయన తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఎలాంటి భారం లేకుండ రాజీ మార్గాన రాజీపడితే అందరు సంతోషంగా ఉండేందుకు ఇది దోహద పడుతుందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి అజాదీకా అమృత్ మహోత్సవ్ సంధర్భంగా జాతీయ జెండా తో జడ్జీలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపిపిజే రహంతుల్లా, బార్ కార్యదర్శి శరభయ్య, న్యాయవాదులు వెంకటరాముడు, చిన్న స్వామిరెడ్డి, ఎస్పెలు యన్.వి.ర మణ, కె.వి.బి.వెంకటరెడ్డి, పారా లీగల్ వాలంటరీలు చిన్నరాజు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిందుపురం ఎంపి గోరంట్ల మాధవ్‌పై అభియోగం టిడిపి కుట్రే



మాట్లాడుతున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి,ఆగస్టు13,ప్రభాతవార్త :** హిందుపురం ఎంపి గోరంట్ల మాధవ్‌పై అభియోగం టిడిపి కుట్రేనని పత్తికొండ నియో జకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఆమె మండల వైకాపా కన్ వీనర్ బొమ్మనరవిరెడ్డి, గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,వైకాపా నాయకులతో కలిసి మాట్లాడారు.తమ పార్టీ ఎంపి అయిన గోరంట్ల మాధవ్‌ను అభాసుపాలు చేసే ందుకు తెదేపా ఫేక్ వీడియోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసింది పచ్చబ్యాచ్ పనేనన్నారు.వారు చేసిన కుట్ర అంతా బూటకం అని తేలిపోయిందన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి,ఎస్.బోయినపల్లి నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,సంజీవరెడ్డి,కోదం డరాముడు తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ సొసైటి అధ్వర్యంలో అజాదీకా అమృత్ మహోత్సవం



విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు

**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 13, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం నందమూరి నగర్‌లోని స్టార్‌సొసైటి అధ్వర్యంలో అజాదీకా అమృత్ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సొసైటి నిర్వాహకురాలు రాజేశ్వరమ్మ మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా జాతీయ పతకాన్ని గురించి దాని రూపొందించిన పింగళి వెంకయ్య గురించి, దేశస్వాతంత్ర్యం కోసం నిస్వార్ధంగా తమ ప్రాణాలు తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుల గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో నాగలక్ష్మీ, ఉశేన్‌బి, లక్ష్మీదేవి, ఎన్ఐపి రాజు, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు13,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్యకళారా ధన కార్యక్రమంలో భాగంగా)శనివారంనాడు ఓ.రంగమణి మరియు వారి బృధం, హైదరబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వినాయకస్తుతి,శివతాం డవస్తోత్రం,ఓం నమ:శివాయ తదితర గీతాలకు వైష్ణవి,మదు మిత,సిరివెన్నెల,సువిధ,నిగమ తదితరులు నృత్యప్రదర్శన చేసారు. శ్రీసా్వమిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూ ర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్ష ణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబ డుతున్నాయి.

## 'రామ్‌కో పరిశ్రమలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ఉత్సవాలు'

**కొలిమిగుండ్ల, ఆగష్టు 13, ప్రభాతవార్త :** స్థానిక కల్వటాల పరిధిలో నిర్మితమవుతున్న రామ్‌కో సిమెంటు పరిశ్రమ ఆవరణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు అజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం దేశానికి స్వాతంత్ర్యం లభించి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కంపనీ ఆవరణంలో రామ్‌కో సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి, జెండా వందనం చేశారు. అనంతరం జాతి సమైక్యతను చాటుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రతి పౌరుడు మదినిండా దేశ భక్తిని నింపుకోవాల్సిన సమయమని రెడ్డి నాగరాజు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌కో ప్రతినిధులు అజ్మల్ అహ్మద్, రవికుమార్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలతో మళ్లి ప్రభుత్వం ఏర్పాటు

**- టిడిపిది లంచగొండి పాలన - గడప గడపకు ఎమ్మెల్యే శిల్పా**

**నంద్యాల క్రైం, ఆగష్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్లి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శనివారం నంద్యాలలో నూనెపల్లె 23 వార్డులో కౌన్సిలర్ రాజ్యలక్ష్మీ, మున్సిపల్ ఛైర్మన్ మాబున్నిసాలతో కలిసి గడప గడప తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకోసమే పనిచేస్తుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తున్నారన్నారు. ముందుగా ఎమ్మెల్యే శిల్పాకు ఆ వార్డు ప్రజలు అశేషజనవాహినితో స్వాగతం పలికారు. అనాడు జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతిమాటను తూచతప్పకుండా నేరవేరుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ నిధిలో కష్టం వచ్చినా, నష్టం వచ్చినా ముఖ్యమంత్రి భరాయించి సంక్షేమ పథకాలు ప్రజలదరికి చేరుస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ఎక్కడా అవకతవకలు జరకుండా ప్రజల ఖాతాల్లోకి నేరుగా జమచయడం జరుగుతుందని తెలిపారు. అప్పటి టిడిపి పాలనలో అవినీతి అక్రమాల పాలన సాగించారని, లంచాలు ఇవ్వనిదే పథకాలు పేదలకు అందేవికాదని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నింపిన ఘనుడు నారాచంద్రబాబు అని ధ్వజమెత్తారు. ప్రజాపాలనలో ప్రజలు మెచ్చే పాలన అందించలేదని చంద్రబాబు



సంక్షేమ పథకాల బోచర్‌ను ఇస్తు వివరిస్తున్న ఎమ్మెల్యే

మోసాలకు, అక్రమాలకు నమ్మబలికాదన్నారు. సంక్షేమ పథకాల్లో ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా ప్రజలఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందన్నారు. జగన్‌రెడ్డి పరిపాలనలో రా ష్ట ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. గడప గడప ప్రోగ్రాంలో ప్రజల నుంచి స్పందన ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ పాంషావలి, బెస్తసంఘం డైరెక్టర్‌చంద్రశేఖరు, వైసీపీ నాయకులు దేశం సదాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు మురళీ, కృష్ణమోహన్, శ్రీనివాసులు, తిక్కన్నగౌడ్, మోహన్‌గౌడ్, నరసింహు లుయాదవ్, చిన్ననరసింహులు, శేఖర్,మల్లయ్య, తోట పార్థుదు, ఓబులేస్‌గౌడ్, షాలిన్‌బాబు, నటరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యతను చాటుదాం - మేయర్

**- పండుగలా అజాదీకా అమృత్ మహోత్సవ్**

**- నగర పాలక సంస్థ అధ్వర్యంలో 3కె, 5కె ఫ్రీడమ్ రన్**



5కె ఫ్రీడమ్ రన్‌ను ప్రారంభిస్తున్న మేయర్

**కర్నూలు మున్సి పాలిటి, ఆగష్టు 13, ప్రభాతవార్త:** కుల, మత ప్రాంతా రాజకీయాలకు అతీతంగా దేశ సమైక్యతను చాటుదామని కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య పిలుపునిచ్చారు. అజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా శనివారం నగర పాలక సంస్థ అధ్వర్యంలో క్రీడాకారులకు కొండారెడ్డి బురుజు వద్ద 3కె, 5కె ఫ్రీడమ్ రన్‌లు నిర్వహించారు. కార్యక్రమాన్ని మేయర్, కమిషనర్ ఏ భార్గవ్‌తేజ్‌లు ప్రారంభించారు. కొండారెడ్డి బురుజు నుంచి 3కె రన్ రాజ్‌విహార్ వరకు, 5కె రన్ కలెక్టరేట్ వరకు వెళ్లి తిరిగి వచ్చేలా ఏర్పాట్లు చేసి పురుషులకు, స్త్రీలకు వేర్వేరుగా రన్‌లు నిర్వహించారు. 5కె రన్‌లో గెలుపొందిన వారికి మొదటి విజేతకు రూ. 5 వేలు, రెండవ విజేతకు రూ.3 వేలు, మూడవ విజేతకు రూ.2 వేలుగా, అలాగే 3కె రన్‌లో మొదటి విజేతకు రూ.3 వేలు, రెండవ విజేతకు రూ.2 వేలు, మూడవ విజేతకు వెయ్యిరూపాయల నగదుగా ప్రకటించి నగర పాలక సంస్థ కౌన్సిల్‌హాల్‌లో నగదుతో పాటు సర్టిఫికెట్, మెమెంటోలు కమిషనర్ అందజేశారు. ఈసందర భంగా మేయర్ మాట్లాడుతూ భారతదేశం బ్రిటిష్ పాలకుల దాస్యశృంకాలల నుంచి విముక్తిపొంది 75 సంవత్సరాలు పూర్తి అవుతుందని, నాటి స్వాతత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాలు గుర్తుచేసుకుంటూ దేశసమైక్యత చాటేందుకు అజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, అన్నిరాజకీయ పార్టీలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కర్నూలు నగరానికి 1.02 లక్షల జాతీయ జెండాలు కావాల్సి ఉండగా ఇప్పటికి 60 వేల జెండాలు నగరానికి వచ్చినట్లు అవి పంపిణి దశలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కృష్ణకాంత్,షాషావలి, అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, మేనేజర్ చిన్నరాముడు, ఎంహెచ్ఓ భాస్కర్‌రెడ్డి, డిఇఇ రవిప్రకాష్,ఎఇలు దినేష్, రాచయ్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, వలి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమం రేషన్ బియ్యం పట్టివేత...

**- ఐదు మంది అరెస్ట్ - రెండు లారీలు, రెండు ఆటోలు స్వాధీనం**

**ఆదోనిటౌన్, ఆగస్టు13, ప్రభాతవార్త ;** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని, ఐదు మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు డీయస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో డీయస్పీ వివరాలు వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు ఆదోని టౌన్‌లోని సాయిబాబా ఆలయం వద్ద రాత్రి 12;30 గంటల సమయంలో అక్కడ ఉన్న రెండు ఆటోల్లో 50 రేషన్ బియ్యం బస్తాలను, ఎరుకలి మహేష్, ఎరుకలి హనుమంతప్ప, బోయ ఇందప్పలను అదుపులోకి తీసుకుని ఇచారణ చేయడం జరిగిందన్నారు. సదరు ముద్దాయిలు బియ్యాన్ని ఆదోని పట్టణ శివారులో ఉన్న సిరుగుప్ప చెక్‌పోస్టు వద్ద ఉన్న లారీలకు లోడ్ చేస్తామని చెప్పగా అంతట సిరుగుప్ప చెక్‌పోస్టు వద్దకు వెళ్లి అక్కడ రెండు లారీల్లో లోడు చేసుకుని ఉన్న 120 బస్తాల్లో పీడీఎస్ రైస్‌ను, లారీ డ్రైవర్ ఖాసీం, హమాలీ గణేష్‌లను అరెస్టు చేసి రెండు ఆటోలు, రెండు లారీలు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఆదోని టౌన్ హనుమాన్‌నగర్‌కు చెందిన గొల్ల రాజా శేఖర్ సదరు బియ్యాన్ని ప్రజల దగ్గర తక్కువ



పట్టుకున్న రేషన్‌బియ్యం, నిందితుల వివరాలను తెలియజేస్తున్న డీయస్పీ

ధరకు కొని వాటిని అక్రమంగా కర్ణాటక రాష్ట్రం రారావి గ్రామానికి తరలిస్తున్నట్లు తేలిందన్నారు. వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో పాల్గొన్న సీఐ గుణశేఖరబాబు, ఎస్ఐ హనుమంతరెడ్డి, సిబ్బందిని డీయస్పీ అభినందించారు.

## ఇంటింటా మువ్వన్నెల జెండా ఎగురవేయాలి

**- పట్టణాన్ని శోభాయానమానంగా తీర్చిదిద్దాం**

**-17,800 మంది పెన్షనర్లకు జాతీయ జెండాలు పంపిణి**



జాతీయ జెండాలను పంపిణి చేస్తున్న కమిషనర్

**నంద్యాల విద్య, ఆగష్టు 13, ప్రభాతవార్త:** అజాదీకా అమృత్ మహోత్సంలో భాగంగా స్వాతత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతిఇంటిపై జాతీయజెండా రెపరెపలాడాలని, పట్టణాన్ని అంతా రంగులవలయంతో శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణాన్ని 42 వార్డలతో పాటు పట్టణంలోని పలు వీధులను సంజీవనగర్, శ్రీనివాససెంటర్, పద్మావతీనగర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ఓవర్‌బ్రిడ్జి వరకు జెండాలు రెపరెపలాడే విధంగా ఏర్పాటు చేశారు. 42వార్డుల వారికి జాతీయజెండాను పంపిణి చేశారు. ప్రతిఇంటిపై ప్రతిఒక్కరు జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. పెన్షన్ తీసుకుంటున్న వారి కోసం దాదాపు 17,800 జెండాలను వాలంటీర్ల ద్వారా పంపిణిచేస్తామని తెలిపారు. ప్రతిపౌరుదు బాధ్యతాయుతంగా ఆగష్టు 15న మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని జాతీయ జెండాను ఎలా ఎగురవేయాలని అనే నియమనిబంధనలు కూడ వారికి వివరించారు. జాతీయ జెండాను ఏవరు అవమానపరచకూడదు. జెండాను ఉపయోగించే సమయంలో ఎలాంటి పొరపాట్లు చేయకూడదు.జెండా ఎగురవేసేటప్పుడు కాషాయవర్ణం పైకి వచ్చేలా ఉండాలి. జెండాను పై నుంచి కిందికి వేలాదియరాదు. జెండాపై ఏదైనా రాయడం, తయారుచేయడం చట్టవిరుద్దం. ఉద్దేశ్యపూర్వకంగా జెండాను, నేలపై, నీటిలో గానీ, కాలిబాటలో వేయరాదు. యూనిఫాం అలంకరణకోసం ఉపయోగించరాదు. ఇంతకుముందు సామాన్య ప్రజలు తమ ఇళ్ళ వద్ద సంస్థల వద్ద త్రీవర్ణ పతాకాన్ని ఎగురవేయడానికి అనుమతి ఉండేది కాదు. ప్రస్తుతం జాతీయజెండా ఇళ్లు, లేదా కార్యాలయాలపై ఎగురవేయడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. పట్టణంలో ప్రతిఇంటిపై కార్యాలయంపై ఆసుపత్రులపై జాతీయజెండా రెపరెపలాడాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు, డిఇ మధుకుమార్, టౌన్ ప్లానింగ్ అధికారిణి రాణెమ్మ, రిజ్వాన, శానిటరీ అధికారులు లక్ష్మీనారాయణ, శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయా..మాపై చూపు నీ దయా..

:-ప్రారంభమైన శ్రీ మార్కండేయస్వామి శ్రావణ మాస ఉత్సవాలు..



పూజలను అందుకుంటున్న మార్కండేయస్వామి

**కోసిగి, ఆగష్టు 13, ప్రభాతవార్త :** మార్కండేయా స్వామీ మాపై చూపు నీ దయా అంటూ పద్మశాలి కులబాంధవులు వేడుకుంటున్నారు..పద్మశాలి కులబాంధవుల ఆరాధ్యదైవమైన శ్రీ మార్కండేయ స్వామి శ్రావణ ఉత్సవాలు శనివారం కోసిగి లోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ప్రారంభమయ్యాయి..మృత్యు వును ఎదిరిం చి యముడితో పోరాటం చేసి మృత్యుంజయుడుగా నిలిచిన భక్త మార్కండేయస్వామిని పద్మశాలి కులబాంధవులు అత్యంత భక్తి శ్రద్దలతో శ్రావణ మాసంలో పూజలు నిర్వహిస్తారు.. పరమ శివుడికి పరమ భక్తుడిగా వెలుగొందుతూ నిరంతరం శివ సన్నిధిలో గడిపిన మార్కండేయస్వామి ఉత్సవాలను కోసిగిలో మూడు రోజుల పాటు భక్తులు నిర్వహిస్తారు..శ్రావణ మాసంలో మూడో సోమవారంను పురస్కరించుకుని పూజలను నిర్వహిస్తారు.. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం ఆలయ కమిటీ ధర్మకర్త యంగలి ఆంజినయ్య, అర్చకులు ఈరేష్ స్వామి ఆధ్వర్యంలో గంగపూజను నిర్వహించి నందికోళ్లను గంగా జలంతో శుభ్రం చేసారు.. ముఖ్యంగా తుంగభద్ర నదీ జలాలలను తీసుకొచ్చి స్వామి వారికి జలాభిషేకం చేసారు..ఇక ఆదివారం ఉదయం నుండే శ్రీ స్వామి వారికి రుద్రాభిషేకం, తదితర పూజలు నిర్వహిస్తారు.. అలాగే సాయంత్రం విశేష పూజలు, తీర్థ ప్రసాద వినియోగం, రాత్రి భక్తి భజనలు జరుగుతుంది.. ఇక చివరి రోజైన సోమవారం ఉదయం నుండి స్వామి వారికి భక్తులు విశేష పూజలు నిర్వహిలచి హోమం కాల్చి సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహంతో మంగళ వాయిద్యాల మధ్య గ్రామంలో భజనలతో వైభవంగా ఊరేగింపు ఉంటుందని కమిటి ధర్మకర్త అంజినయ్య తెలిపారు..

## పూర్వపు విద్యార్థుల కలయిక ఓ అనుభూతి

-పాఠశాలకు ఎంతో చేయూతనిచ్చిన పూర్వపువిద్యార్థి



పూర్వపు విద్యార్థులు గురువులను సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల, ఆగష్టు 13, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన శారదా విద్యానికేతన్ పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు శనివారం ఒకేచోట కలుసుకొని వారి అనుభూతులను పంచుకున్నారు. పాఠశాల నిర్వాహకులు కరస్పాండెంట్ అయిన పాండురంగారావుతో పాటు గురువులు కృష్ణారావు,రాములమ్మ మరికొంతమందికి సన్మానం చేసి బహుకరించారు. తమను ఉన్నతస్థాయిలో చేర్చిన గురువులకు మేం ఏమిచ్చి మీరుణం తీర్చుకోగలమంటూ ప్రతిఒక్కరు వారిని గుర్తుచేసుకున్నారు. 1994-95 బ్యాచికి చెందిన ఈ విద్యార్థులు నేడు అనేకమంది వారి జీవితాల్లో స్థిరపడి మంచి ఉన్నతస్థాయిలో ఉన్నారు. ఒకరినొకరు పలకరించుకొని కౌగిలించుకొని తమ అత్మీయతను చాటుకున్నారు. కొంతమంది డాక్టర్లుగాను, కొంతమంది వ్యాపారవేత్తలుగా, కొంతమంది కాంట్రాక్టర్లుగాను, కొంతమంది పత్రికావిలేఖరులు గాను కొనసాగుతున్నారు. అందరు తాము విద్యనేర్చుకునే సమయంలో అలనాటి గతస్మతులను గుర్తుచేసుకొని ఆనందాన్ని గడిపారు. పాఠశాల విద్యను అభ్యసించినందుకు సుమారు కొంత మొత్తంలో ఆర్థికసాయాన్ని పాఠశాలకు అందజేశారు. డాక్టర్లుగా ఉన్న గురుప్రసాద్, రమణి, సురేంద్రతో పాటు మరికొంత మంది ఆర్థికసాయం అందించారు. తమతోటి సహచరుడు అనుకోకుండా మరణించడంతో ఆయన కుటుంబానికి కూడ ఈవిద్యార్థి బృందం అర్థికసాయాన్ని అందించారు. అలనాడు పాఠశాలలో నేర్పిన విద్య వారి జీవితానికి మార్గదర్శకంగా మారిందన్నారు. విద్యను కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే మంచిఫలితాలతో పాటు వారి భవిష్యత్తు ఆనందదాయకంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

## చెన్నకేశవ స్వామికి శ్రావణమాస పూజలు



స్వామి వారిని,అమ్మవారిని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు

**దేవనకొండ,ఆగస్టు 13,ప్రభాతవార్త :** కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు వెలసిన శ్రీ లక్ష్మికౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రావణమాస మూడో శనివారం కావడంతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ ఆర్ హనుమంతరెడ్డిల ఆధ్వర్యంలో పండితులు విద్యాధర్ స్వామి చెన్నకేశవ స్వామి వారికి అభిషేకం,ఆకుపూజలు తదితర విశేష పూజలు నిర్వహించారు. తర్వాత స్వామి వారిని అమ్మవారిని పల్లకిలో ఉంచి ఆలయం చుట్టూ వేడుక నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. కప్పట్రాళ్ల యోగీశ్వరనాయుడు,ఆర్ వెంకటేశ్వరరెడ్డి,మండల వైస్ ఎంపిపి భర్త మీనగ నాగప్ప,కురువ పూలన్న,చెల్లెలచెలిమిల వెంకటరామిరెడ్డి,శివారెడ్డి,వల్లె కృష్ణ,మీనుగ కౌలుట్లయ్య దేవాలయ సిబ్బంది భక్తులు పాల్గొననా న్నరు.

## ఆంజనేయస్వామికి గ్రామోత్సవాలు

**మద్దికెర,ఆగస్టు 13,ప్రభాతవార్త :** మండలంలో శ్రావణమాసపు మూడో శనివారం సందర్భంగా మద్దికెర,ఎం అగ్రహారం,యడవలి గ్రామాల్లో ఆంజనేయస్వామి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అలాగే పెరవలి రంగనాథ స్వామి దేవాలయంలో రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పై గ్రామాల్లో ఆంజనేయస్వామి పూర్ణకుంభాన్ని గుర్రంపై ఉంచి గ్రామంలో ఊరేగించారు.

## హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ




**కర్నూలు లీగల్,ఆగస్టు 13,ప్రభాతవార్త :** హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా 75ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక అమృత్ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం మిలటరీ కాలనీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో 100మీటర్ల మువ్వన్నెల జెండాను పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కైలాస్ నాయక్ పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ గ్రామాల్లో కానీ దళిత గిరిజన ఆవాసాల్లో కానీ కనీస వసతులు లేవన్నారు. విద్యకు,ఉపాధికి, వైద్యానికి సామాన్య ప్రజలు నోచుకోలేకపోతున్నారన్నారు. భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని హక్కుల వలన మన బడుగు,బలహీన వర్గాలకు సంబంధించిన పిల్లలు కనీసం చదువుకోవడం జరుగుతుందన్నారు. చదువు వల్ల విజ్ఞానం వస్తుందని ఆ విజ్ఞానంతో ఉపాధి అవకాశాలు పొందుతారని ఆనాడు విద్యాహక్కు చట్టాన్ని పొందపరచడం జరిగిందని అలాగే ఈ దేశం బాగుపడాలంటే గాంధీ మార్గంలో అహింస వాదాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. మన దేశం ప్రపంచ దేశాలలో ముందు ఉండాలంటే గ్రామాల రైతులు బాగుండాలన్నారు. గ్రామాల్లో నివసించే ప్రజలు రాజకీయాలకు అతీతంగా గ్రామ అబివృద్ధికి తోడ్పడాలని కుల,మతాలకు అతీతంగా సోదరభావంతో అందరు కలిసిమెలసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఈఓఆర్‌డి నాగేశ్వర్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ మాధురి, సెక్రటరీ కవితమ్మ,ఎంపిటిసి మరియన్న,పెద్దలు ఈశ్వరయ్యగౌడ్,యువకులు వెంకటేష్,ఫిలిప్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కవాతు రిహార్సల్స్

**75వ స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబు అవుతున్న పెరేడ్ గ్రౌండ్**



భద్రత ఏర్పాట్ల ను పరిశీలించిన ... జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

**కర్నూలు ,ఆగష్టు 13,ప్రభాతవార్త :** ఆగస్టు 15న జరిగే 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పోలీసుల కవాతు రిహార్సల్స్‌ను కర్నూలు జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శనివారం నిర్వహించారు. ఈ కవాతు రిహార్సల్‌ను జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పరిశీలించారు. పేరడ్ రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. కవాతు పరిశీలన వాహనంలో జిల్లా ఎస్పీ వెళ్ళి పోలీసుల కవాతును పరిశీలించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లను, సౌకర్యాల గురించి సమీక్షించి జిల్లా ఎస్పీ పరిశీలించారు. సివిల్, ట్రాఫిక్, ఏఆర్, ఫైర్ పోలీసులు మరియు హోంగార్డ్స్‌తో పాటు చిన్నమ్రి వీడు, కోయిలకొండ, గోనేగండ్ల, ఎమ్మిగనూరు, ఆదోని , ఓర్వకల్లు మోడల్ స్కూళ్ళ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు కూడా కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా, ఆర్ఐలు సురేంద్రా రెడ్డి, వివిఎస్ రమణ , శివారెడ్డి, ఆర్ ఎస్సైలు పాల్గొన్నారు.

## పోలీసు స్పందన కార్యక్రమం తాత్కలిక రద్దు

**కర్నూలు ,ఆగష్టు 13,ప్రభాతవార్త :** ఆగష్టు 15 సోమవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో జరగాల్సిన స్పందన కార్యక్రమమును తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగష్టు 15న 75 వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల సంధర్భంగా పోలీసు అధికారులు అందుబాటులో లేకపోవడం వలన స్పందన కార్యక్రమం వాయిదా పడింది. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ , ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమం కు రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం(ఆగష్టు 22) నుండి " స్పందన కార్యక్రమం" యధావిధిగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయం నందు జరుగును. ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ తెలిపారు.

## సచివాలయల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

**-రూ.40 లక్షలతో నూతన సచివాలయం ప్రారంభించి ఎమ్మెల్యే శిల్పా**

**నంద్యాల రూరల్, ఆగష్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సచివాలయాల వ్యవస్థను ఏర్పాటుచేసి సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొత్తపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన రూ.40 లక్షలతో సచివాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కు గ్రామ ప్రజల పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. గ్రామంలో టిడిపి పార్టీకి చెందిన ముఖ్యనాయకులు వైసీపీలో చేరారు. రాష్ట్రముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలకు అకర్శితులై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష అధ్వర యంలో అధికసంఖ్యలో టిడిపిని వీడి వైసీపీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి ప్రతికార్యక్రమం కొత్తపల్లె గ్రామం నుంచే ప్రారంభిస్తున్నామన్నారు. టిడిపిని వీడి వైసీపీలో చేరడం ఎంతో హర్షిందగ్గ విషయమన్నారు. కొత్తపల్లె గ్రామాన్ని అభివృద్ధితో పాటు అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తు అదర్శగ్రామంగా తీర్చిదిద్దడానికి నావంతు కృషిచేస్తానన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజిలకు భూమి పూజ నిర్వహించామన్నారు. గ్రామంలో ఏ చిన్నసమస్య ఉన్నా తమదృష్టి కి తేస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, జడ్పీటిసి గోకుల్‌కృష్ణారెడ్డి, ఎంపిపి శెట్టి ప్రభాకర్, గ్రామ వైసీపీ నాయకులు బాలవెంకట్‌రెడ్డి, నరేంద్రారెడ్డి, హరినాథ్‌రెడ్డి, శివరామకృష్ణారెడ్డి, రాజు, కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, శివ, పాల్గొన్నారు

## మహానందీశ్వరుని సన్నిధిలో సబ్‌డిఎఫ్ఓ

**మహానంది, ఆగష్టు 13, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం సందీప్‌రెడ్డి ఐఎఫ్ఎస్ ఫ్లయింగ్‌స్క్వాడ్ సబ్ డిఎఫ్ఓ దొర్నాల వారు కుటుంబ సమేతంగా శనివారం వచ్చారు.ఆలయ దర్శనానికి వచ్చిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల అశీర్వచనం స్వామివార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ వేదపండితులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ శశిధర్‌రెడ్డి, ఫారెస్టు ఎఫ్‌డిఓ ప్రతాప్ తదితరులున్నారు.



సబ్‌డిఎఫ్ఓను కండువాతో సన్మానిస్తున్న ఆలయ అధికారులు